## విజ్ఞాన్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుకేషన్ డే వేడుకలు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23( అక్షరం న్యూస్)

వైరా స్థానిక విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ నందు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఎండలు బాగా వస్తున్నందున పిల్లలందరూ ఇంట్లోనే ఉండాలని తెలిపారు. చెరువుల వెంబడి ఈతకు వెళ్లి తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టకుండానే ఉండాలని కోరారు. వేసవి కాలంలో, ఏదో ఒక విషయంలో శిక్షణ పొంది, వేసవి కాల సెలవలను ఆనందంగా గడపాలన్నారు. చెరువుల వద్ద వాగుల వద్ద ఈతకని వెళ్లి, ఇబ్బందుల పాలు కావద్దన్నారు. చిన్న పిల్లల కథలు తదితర నేర్చుకొని వేసవి కాల సెలవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులపై ఎన్నో ఆశలతో ఉంటారని వారి ఆశలను వమ్ము చేయవద్దన్నారు. క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

- ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం అభినందనీయం..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్)

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని జిల్లా ఎకడమిక్ మానిటరింగ్ అధికారి ప్రభాకర్ రెడ్డి, మధిర ఎ.ఎం.సి చైర్మన్ బండారు నరసింహారావు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత, ప్రముఖ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి , శ్రీనిధి స్కూల్ అధినేత సర్పంచ్ బి అంజన బాబు అన్నారు. బుధవారం టివిఎం పాఠశాలలో శ్రీకృష్ణ సూర్య ట్రస్ట్ వ్యవస్థాపకులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మధిర, ఎర్రుపాలెం వైరా మండలాల్లో 35 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వైరా మండలానికి చెందిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను బండారు సరిత , ధనలక్ష్మి , బి .రామ్ , దయాకర్ , జి .అనిత అమరం లను ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయలకు మాత్రమే ఉన్నదన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులనే కాకుండా ప్రైవేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను సన్మానం ఎంతో గొప్ప విషయం అన్నారు. జిల్లా విద్యాశాఖ తరఫున ఈ కార్యక్రమం చేపట్టిన శ్రీనివాసరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మధిర ఎంఈఓ మురళీమోహన్ ఎస్టిఎఫ్ జిల్లా నాయకులు కోటారెడ్డి, పెనుగొండ ఉపేంద్ర రావు పిఆర్ టియు మండల మండల బాధ్యులు వెలిశెట్టి నరసింహారావు, గోవర్ధన్ రెడ్డి, వీరయ్య శ్రీహరి, నాగేశ్వరావు పాల్గొన్నారు.

## శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు

- ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం...
- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జ్యోతి
- జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.
- సమాజ అభివృద్ధికి భగీరథ మహర్షి చూపిన మార్గం ఆదర్శం..
- బిసి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23( అక్షరం న్యూస్)

శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి పేర్కొన్నారు.గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో కలెక్టరేట్ నందు శ్రీ భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశోక్, సోమ శ్రీనివాసరావు, వేముల యాకయ్య, పెద్ది శ్రీనివాస్ , ఎన్. బాలకృష్ణ , బి. విజయ్ కుమార్ అనిశెట్టి లక్ష్మీనారాయణ , టి. రంగనాథ స్వామిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి మాట్లాడుతూ శ్రీ భగీరథ మహర్షి విశిష్టతను కొనియాడారు. సమాజ అభివృద్ధి కోసం వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. క్రమంలో బిసి కుల సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రఘురాం' సంకల్పం.. పల్లెల్లో వికాసం..

- రూ.8.50 కోట్లతో గ్రామాల రూపురేఖల మార్పునకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కృషి..
- పల్లె ముంగిట ప్రగతి బాటే లక్ష్యంగా
- ఖమ్మం జిల్లాలో ఉపాధి హామీ
- (ఎంజీఎన్ఆర్ఈజీఎస్)నిధులతో మౌలిక వసతుల వెల్లువ..
- నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యతగా పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు రామసహాయం ఆదేశాలు ..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్)

ఖమ్మం: జిల్లాలో పల్లె సీమలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్

(వీ+చీ=జు+టా) 2025-26 నిధుల ద్వారా జిల్లా వ్యాప్తంగా మౌలిక వసతుల కోసం విశేష కృషి చేస్తున్నారు. రూ.8.50 కోట్ల భారీ అంచనా వ్యయంతో 199 పనులకు శ్రీకారం చుట్టి, తనదైన ముద్ర వేస్తున్నారు.

### సింగరేణి మండలానికి సింహభాగం..

ఈ నిధుల కేటాయింపులో ఎంపీ రఘురాం రెడ్డి సింగరేణి (కారేపల్లి) మండలానికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చారు. జిల్లాలోనే అత్యధికంగా ఈ ఒక్క మండలానికే రూ.152.50 లక్షల నిధులను కేటాయించారు. ఇక్కడ మొత్తం 34 అభివృద్ధి పనులను చేపట్టడం ద్వారా మండలంలోని గ్రామాల రూపురేఖలను మార్చేందుకు ఆయన భారీగా నిధులు వెచ్చించారు.

### మండలాల వారీగా నిధులు, పనుల వివరాలు ఇలా..

జిల్లాలోని అన్ని మండలాల అభివృద్ధికి సమానంగా నిధులు పంపిణీ చేస్తూ ఎంపీ చొరవ చూపారు. తల్లాడ మండలానికి రూ.95 లక్షలు (23 పనులు), బోనకల్ మండలానికి రూ.78.50 లక్షలు (18 పనులు), కల్లూరుకు రూ.58.50 లక్షలు (15 పనులు), ముదిగొండకు రూ.53.50 లక్షలు (12 పనులు), చింతకాని మండలానికి రూ.50 లక్షలు (13 పనులు) మంజూరు చేశారు. అలాగే రఘునాధపాలెం మండలానికి రూ.42 లక్షలు (9 పనులు), వైరాకు రూ.40.50 లక్షలు (11 పనులు), కొణిజర్లకు రూ.35 లక్షలు (10 పనులు), మధిరకు రూ.22.50 లక్షలు (6 పనులు), సత్తుపల్లికి రూ.22 లక్షలు (7 పనులు) కేటాయించారు.

వీటితో పాటు ఎన్కూరుకు రూ.16 లక్షలు (4 పనులు), వేంసూరుకు రూ.15 లక్షలు (4 పనులు), తిరుమలాయపాలెం మండలానికి రూ.13 లక్షలు (3 పనులు), ఎర్రుపాలెంకు రూ.12.50 లక్షలు (3 పనులు), ఖమ్మం రూరల్‌కు రూ.10 లక్షలు (2 పనులు), పెనుబల్లి మండలానికి రూ.9.50 లక్షల (2 పనులు) నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు.

### రూ. 1.50 కోట్లతో పాలేరు నియోజకవర్గంలో..

ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు సంబంధించి రూ.1,00,50,000నిధులతో మాలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టగా..అభివృద్ధి పనులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయి. నిరంతరం పర్యవేక్షించాలంటూ..

### ఉన్నతాధికారులకు ఎంపీ ఆదేశాలు..

మంజూరైన 199 పనుల్లో ఇప్పటికే 157 పనులకు సంబంధించిన ప్రక్రియ పూర్తయ్యింది. ప్రస్తుతం 43 పనులు శరవేగంగా పురోగతిలో ఉండగా, 51 పనులు ఇప్పటికే పూర్తి కావచ్చాయి. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, నిర్దేశిత గడువులోగా వంద శాతం పనులు పూర్తి కావాలని ఎంపీ రఘురాం రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పనిని ఆయన వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు సమీక్షలునిర్వహిస్తుండటంతో పల్లెల్లో ప్రగతి పరుగులు పెడుతోంది. ఎంపీ ప్రత్యేక కృషి పట్ల సర్పంచ్ లు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పాలేరులో ప్రజల ముంగిటకే 'ప్రజా దర్బార్'

- 25 నుంచి నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి..
- ఒకే వేదికపైకి అధికార యంత్రాంగం.. క్షేత్రస్థాయిలోనే సమస్యలకు చెక్ పెట్టేలా వ్యూహం..
- కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలకు స్వస్తి..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్)

ఖమ్మం : "ప్రభుత్వం అంటే ప్రజల కోసం.. ప్రజల వద్దకే పాలన" అనే ఇందిరమ్మ రాజ్యపు ఆశయాన్ని నిజం చేస్తూ పాలేరు నియోజకవర్గంలో సరికొత్త ప్రజా పాలన శకానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శ్రీకారం చుట్టారు. సామాన్యులు తమ చిన్న చిన్న సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగే పని లేకుండా, అధికారులందరినీ ప్రజల ముంగిట నిలబెట్టేలా క్షేత్రస్థాయిలో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని రూపొందించారు.

### అధికారులంతా ఒకే చోట..

ఈ ప్రజా దర్బార్‌లో జిల్లా కలెక్టర్ మొదలుకొని నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒకే వేదికపైకి రానున్నారు. రెవెన్యూ, భూ




సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల విజ్ఞప్తులు, కొత్త రేషన్ కార్డులు, స్థానిక మౌలిక సదుపాయాల వరకు.. ఏ రకమైన సమస్యకైనా తక్షణ పరిష్కారమే ధ్యేయంగా మంత్రి ఈ వేదికను తీర్చిదిద్దారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా పర్యవేక్షించేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం విశేషం.

### రాయిగూడెం, సుబ్లేడుల్లో తొలి అడుగు..

ఈ నెల 25వ తేదీ శనివారం రెండు ప్రధాన కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. నేలకొండపల్లి మండలం రాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు తొలి దర్బార్ జరుగుతుంది. ఈ కేంద్రానికి రాయిగూడెం, అజయ్‌తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తమ సమస్యలతో హాజరుకావచ్చు.

మధ్యాహ్నం 3:30 నుండి తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 3:30 గంటల నుండి రాత్రి 7:30 వరకు రెండో వేదిక సిద్ధమైంది. ఈ కేంద్రానికి సుబ్లేడు, లక్ష్మీదేవిపల్లి తండా, రఘునాథపాలెం, హస్నాబాద్, ఇస్లావత్ తండా, మహమ్మదాపురం, మేకల తండా, మేడిదపల్లి, చంద్రు తండా, జోగులపాడు, పాతర్లపాడు, గోల్ తండా, జల్లెపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తరలిరానున్నారు."తన నియోజకవర్గంలో ఏ ఒక్క పౌరుడు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగకూడదనే ఆకాంక్షతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను" అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. అధికారులందరూ పూర్తి సమాచారంతో క్షేత్రస్థాయికి రావాలని ఆయన ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

# నిశ్శబ్ద విప్లవం.. నిరంతర ప్రయాణం

- 76 ఏళ్ల వయసులోనూ తగ్గని 'ప్రణయ్' పంథా.
- వృత్తే శ్వాస.. విశ్లేషణే ప్రాణం, బెంగాల్ వీధుల్లో అలుపెరుగని అన్వేషి.
- సిద్ధాంతం వీడని శిఖరం ప్రణయ్ రాయ్ - నిబద్ధతకు నిలువుటద్దం.

అక్షరం న్యూస్ ప్రతినిధి, సుల్తానాబాద్,పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 23,

(మహమ్మద్ యూసుఫ్ అలీ )

భారతీయ జర్నలిజం చరిత్రలో ప్రణయ్ రాయ్ అంటే కేవలం ఒక పేరు కాదు, అదొక నిరంతర ప్రవాహం. 76 ఏళ్ల వయసులో, విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో కూడా పశ్చిమ బెంగాల్ ఎన్నికల వేడిలో, మండుతున్న ఎండలను లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలో ఆయన చేస్తున్న రిపోర్టింగ్ చూస్తుంటే ముసలితనం శరీరానికే కానీ మనసుకి కాదనిపిస్తుంది. దశాబ్దాల కాలం పాటు ఎన్.డి.టి.వి. లాంటి మీడియా లో మకుటం లేని మహారాజు గా ఆ సంస్థ ను ఏలిన వ్యక్తి, అనూహ్య పరిస్థితుల్లో ఆ సంస్థ నుండి బయటకు రావాల్సి వచ్చినా, కుంగిపోకుండా 'డికోడర్' వంటి సరికొత్త డిజిటల్ వేదికతో మళ్ళీ ప్రజల ముందుకు రావడం ఆయనలోని అజేయమైన పట్టుదలకు నిదర్శనం.నేటి తరం జర్నలిస్టులు ఆయన నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. వార్త అంటే కేవలం అరుపులు, కేకలు కాదని, హుందాతో కూడిన విశ్లేషణ అని ఆయన నిరూపించారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా, తన గొంతును నొక్కే ప్రయత్నాలు జరిగినా, నిశ్శబ్దంగా తన పని తాను చేసుకుంటూ పోవడమే అసలైన వృత్తి ధర్మమని ప్రణయ్ రాయ్ జీవితం మనకు చెబుతుంది. అధికారానికి లొంగకుండా, గణాంకాలతో కూడిన వాస్తవాలను ధైర్యంగా ప్రజల ముందు ఉంచడం ఎలాగో ఆయన ప్రతి ఇంటర్వ్యూలోనూ కనిపిస్తుంది. కేవలం



స్టూడియో ఏసీ గదులకే పరిమితం కాకుండా, సామాన్య ఓటరు కళ్లలో ఆశను, ఆవేదనను చదవగలిగే గుణం ఆయనను ఒక గొప్ప జర్నలిస్టుగా నిలబెట్టింది.భావి తరాలకు ఆయన ఇస్తున్న సందేశం ఒక్కటే కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు, ఒడిదుడుకులు సహజం, కానీ మన మీద మనకు ఉన్న నమ్మకం వృత్తి పట్ల ఉన్న నిబద్ధత మనల్ని ఎప్పటికీ సజీవంగా ఉంచుతాయి. టెక్నాలజీ మారుతున్న కొద్దీ మనం కూడా మారుతూ, కొత్త విషయాలను నేర్చుకుంటూ ఉండాలి. పదవులు, సంస్థలు మారవచ్చు కానీ, ఒక జర్నలిస్టుగా సమాజం పట్ల మనకు ఉండే బాధ్యత ఎప్పటికీ మారకూడదు. ఈ వయసులో కూడ స్టూడియోకే పరిమితం కాకుండా, బెంగాల్‌లోని మారుమూల గ్రామాలు, పట్టణాల్లో పర్యటిస్తూ ఓటర్ల నాడిని పట్టుకోవడంలో ఆయనకు ఆయనే సాటి, బెంగాల్ ఆర్థిక వ్యవస్థ, నిరుద్యోగం,సంక్షేమ పథకాలపై ఆయన చేస్తున్న గ్రౌండ్ రిపోర్టింగ్ యువ జర్నలిస్టులకు సైతం స్ఫూర్తినిస్తోంది. గంటల తరబడి సాగే ఎన్నికల చర్చల్లో పాల్గొనడం, గణాంకాలను విశ్లేషించడం, సామాన్యుడి గొంతును వినిపించడం ద్వారా "జర్నలిజం అనేది ఒక వృత్తి కాదు, అదొక నిరంతర తపస్సు" అని ప్రణయ్ రాయ్ నిరూపిస్తున్నారు.బెంగాల్ వీధుల్లో ఆయన వేస్తున్న ప్రతి అడుగు, నిజాయితీగా పని చేసే ప్రతి జర్నలిస్టుకు ఒక గొప్ప పాఠం. వృత్తిని ప్రేమిస్తే అది మనల్ని ఎలా నడిపిస్తుందో చెప్పడానికి ప్రణయ్ రాయ్ ఒక సజీవ సాక్ష్యం.